**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేదీ : సెప్టెంబర్ 21, 2016.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
విజయవాడ.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం: తొండంగి మండలంలోని రొయ్యల హేచరీస్‌ను దెబ్బదీసే దివీస్ ల్యాబరేటరీస్‌కు అనుమతి ఇవ్వవద్దని కోరుతూ...**

తూర్పుగోదావరి జిల్లా, తొండంగి మండలం, పంపాదిపేట, తాటియాకులపాలెం, కొత్తపాకల, ఒంటిమామిడి గ్రామాల పరిధిలో దివీస్ ల్యాబరేటరీస్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ఏపిఐఐసి భూమిని కేటాయించింది. దీనివల్ల ఈ ప్రాంతంలో దివీస్ ఫ్యాక్టరీ నిర్మాణం జరిగితే సముద్రపు నీరు కలుషితమవుతుంది. చుట్టు ప్రక్కల గ్రామాల్లో ఇప్పటికే 200లకు పైగా ఆక్వా హేచరీస్ వున్నాయి. దేశంలోని 60శాతం ఆక్వా రైతులకు ఇక్కడినుండే సీడ్ సరఫరా అవుతుంది. ఈ హేచరీస్‌కు సముద్ర నీరే ప్రధాన వనరు. సముద్రపు అలల్లో వచ్చే వ్యత్యాసమే కొన్ని సందర్భాల్లో తీవ్రంగా నష్టపరుస్తుందని హేచరీస్ వారు చెబుతున్నారు. దివీస్ ఫ్యాక్టరీనుండి వచ్చే వ్యర్థ పదార్థాలు సముద్రంలో కలిసి నీరు కలుషితమైతే ఈ హేచరీస్ అన్నీ మూతబడతాయని హేచరీలలో పనిజేసే కార్మికులు ఆందోళన చెందుతున్నారు. ఒక్క హేచరీలో 20 నుండి 80 మంది వరకు పనిజేస్తున్నారు. నెలకు రూ.10వేల వరకు సంపాదించుకొనే వీరంతా ఉపాధి కోల్పోతారు.

గతేడాది 30వేలకోట్లు విదేశీ మారక ద్రవ్యం సాధించిన ఆక్వా రంగానికి కీలకమైన హబ్బుగా ఈ ప్రాంతం ఉన్నది. దివీస్ ఫ్యాక్టరీని మరో ప్రాంతంలో నిర్మించుకోవడానికి అవకాశం వున్నది. కానీ హేచరీస్‌కు అటువంటి అవకాశం లేదు. ఒకవైపు విదేశీ మారక ద్రవ్యాన్ని మరోవైపు వేలాదిమందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధిని కల్పిస్తున్న హేచరీస్‌ను మూతబడకుండా కాపాడాలి.

ఈ నేపథ్యంలో హేచరీస్‌ను, వేలాదిమంది ఉపాధిని దెబ్బదీసే దివీస్ ఫ్యాక్టరీ నిర్మాణ అనుమతిని రద్దుజేయాలని కోరుతున్నాను.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి